నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
12 జూన్ 2024
పేజీలు 8

**శ్రీదేవి ప్రసాద్**

శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీదేవి ప్రసాద్‌కు ప్రతిష్ఠాత్మక 31వ యుధ్‌వీర్ పురస్కారం లభించింది. ప్రత్యేక అవసరాలు గల వారికి నాణ్యమైన పునరావాస సేవల నిర్విరామ కృషికి ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డును ఏప్రిల్ 31న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆమెకు అందజేశారు. ఈ అవార్డు కింద రూ.లక్ష నగదు అందించారు. యుధ్‌వీర్ ఫౌండేషన్‌ను సీతా యుధ్‌వీర్ 1991, ఏప్రిల్ 10న స్థాపించారు.

# ముల్కీ నియమాలు చట్టబద్ధమే అని పేర్కొన్న న్యాయమూర్తి?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం




**1. స్టేట్‌మెంట్స్**
ఎ. 1919 నుంచి అమల్లోకి వచ్చిన ముల్కీ నిబంధనలు స్థానికతను 15 సంవత్సరాలుగా పేర్కొనగా 32వ రాజ్యాంగ సవరణ (1973) ద్వారా స్థానికతను 4 సంవత్సరాలకు తగ్గించారు
బి. ఆరు సూత్రాల పథకంలో భాగంగా హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**2. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం జిల్లా స్థాయి, జోనల్ స్థాయి నాన్‌గెజిటెడ్, జోనల్ స్థాయి గెజిటెడ్ ఉద్యోగాల్లో స్థానికులకు కల్పించిన రిజర్వేషన్ వరుసగా....**
1) 80 శాతం, 90 శాతం, 60 శాతం
2) 80 శాతం, 70 శాతం, 60 శాతం
3) 60 శాతం, 70 శాతం, 80 శాతం
4) 50 శాతం, 60 శాతం, 70 శాతం

**3. 6వ జోన్ నుంచి హైదరాబాద్‌ను వేరుచేసి వివాదాస్పదంగా మార్చిన రాష్ట్రపతి ఉత్తర్వులోని అంశం?**
1) 14(ఎ) 2) 14(2)
3) 14(ఎఫ్) 4) 14(ఎన్)

**4. స్టేట్‌మెంట్స్**
ఎ. రాజ్యాంగంలోని నిబంధన 16(3) ప్రకారం ఉద్యోగాల్లో నివాస అర్హతను విధిస్తూ చట్టం చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉందని రాజ్యాంగ నిబంధన 85(ఎ) స్పష్టం చేస్తుంది
బి. పార్లమెంట్ 1957లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు సంబంధించిన నివాస అర్హత చట్టాన్ని ఆమోదించింది
సి. నివాస అర్హత చట్టం 1957 ప్రకారం కేంద్ర ప్రభుత్వం 1959లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల (నివాస అర్హత) నిబంధనలను రూపొందించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనది
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, బి, సి సరైనవి

**5. ముల్కీ నిబంధనలు రాజ్యాంగబద్ధమేనని సుప్రీం కోర్టు ఎప్పుడు తీర్పునిచ్చింది?**
1) 1972, అక్టోబర్ 3
2) 1972, సెప్టెంబర్ 3
3) 1973, నవంబర్ 3
4) 1973, డిసెంబర్ 3

**6. 1969 తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే తెలంగాణ ప్రజల అవసరాలను తీర్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధీ పార్లమెంటులో అష్టసూత్ర పథకాన్ని ఎప్పుడు ప్రకటించింది?**
1) 1967, ఏప్రిల్ 10
2) 1969, ఏప్రిల్ 11
3) 1969, మే 11
4) 1969, జూన్ 11

**7. లలిత్ కమిటీ నివేదిక ప్రకారం 1956, నవంబర్ 1 నుంచి 1968, మార్చి 31 మధ్యకాలంలో జరిగిన ఆదాయ, వ్యయాల గణాంకాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదాయంలో తెలంగాణ ఆదాయ శాతం?**
1) 41.71 2) 42.80
3) 43.71 4) 44.80

**8. కేంద్ర ప్రభుత్వం ఆరుసూత్రాల పథకాన్ని ప్రకటించిన కారణంగా తెలంగాణ ప్రజాసమితి రాష్ట్ర కార్యవర్గం తెలంగాణ ప్రజాసమితిని ఎప్పుడు కాంగ్రెస్‌లో విలీనం చేసింది?**
1) 1971, సెప్టెంబర్ 25
2) 1971, సెప్టెంబర్ 18
3) 1971, అక్టోబర్ 18
4) 1971, నవంబర్ 25

**9. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ప్రశంసిస్తూ ఫార్వర్డ్ బ్లాక్, భారతీయ క్రాంతి దళ్‌లు స్వతంత్ర భారతదేశంలో ఇలాంటి విద్యార్థి లేదా ప్రజా ఉద్యమానికి సరిపోయే మరో ఉద్యమం లేదని, ఇది మొదటిదని పేర్కొన్నాయి
2) నాటి ముఖ్యమంత్రి పీవీ నర్సింహారావు ఉస్మానియా యూనివర్సిటీని ప్రభుత్వ శాఖలో ఒక శాఖగా మార్చాలని తీవ్రంగా ప్రయత్నించాడు
3) 1969 తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సేఫ్‌గార్డ్స్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు
4) తెలంగాణ రక్షణల కోసం 1969, జనవరి 21న జీవో నంబర్ 36 ను తెచ్చారు

**10. స్టేట్‌మెంట్స్**
ఎ. 1969 తెలంగాణ ఉద్యమ కాలంలో కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వంలో పీవీ నర్సింహారావు విద్యాశాఖ మంత్రిగా పని చేశారు
బి. 1972 జై ఆంధ్ర ఉద్యమం ప్రభావంతో పీవీ నర్సింహారావు తన ముఖ్యమంత్రి పదవిని కోల్పోయారు
సి. ఆంధ్రప్రదేశ్‌లో 1972, జనవరి 18 నుంచి రాష్ట్రపతి పాలన విధించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ, బి సరైనవి, సి తప్పు
3) ఎ, బి, సి సరైనవి 4) ఎ, బి, సి తప్పు

**11. ముల్కీ నిబంధనల విషయంలో తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల ప్రజల్లో నెలకొన్న భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకొని నాటి ప్రధాని ఇందిరాగాంధీ పంచసూత్ర ప్రణాళికను ఎప్పుడు ప్రకటించారు?**
1) 1972, నవంబర్ 27
2) 1972, సెప్టెంబర్ 27
3) 1973, నవంబర్ 27
4) 1973, జనవరి 27

**12. స్టేట్‌మెంట్స్**
ఎ. 1969 ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వైఫల్యం చెందిన నేపథ్యంలో తెలంగాణ యువకులు, విద్యార్థులు అసంతృప్తికి గురై నక్సలిజం మార్గాన్ని అనుసరించారు
బి. తరిమెల నాగిరెడ్డి, సీ ప్రహ్లాదరావుల నాయకత్వంలో 1968లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) పార్టీ ఆవిర్భవించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**13. రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా రూపొందించిన ఏ జీవో ప్రకారం హైదరాబాద్ నగరం 6వ జోన్ పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు?**
1) జీవో ఎంఎస్ నంబర్ 729, తేదీ 1975, నవంబర్ 1
2) జీవో ఎంఎస్ నంబర్ 728, తేదీ 1975, నవంబర్ 1
3) జీవో ఎంఎస్ నంబర్ 730, తేదీ 1975, నవంబర్ 2
4) జీవో ఎంఎస్ నంబర్ 731, తేదీ 1975, నవంబర్ 2

**14. పెద్దమనుషుల ఒప్పందంలో నివాస అర్హతను ఎన్ని సంవత్సరాలుగా పేర్కొన్నారు?**
1) 15 2) 12 3) 10 4) 6

**15. రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా రూపొందించిన జోనల్ వ్యవస్థలో స్థానికతకు సంబంధించి రిజర్వేషన్ నియమ నిబంధనలు అమలు జరుగుతున్న తీరును అధ్యయనం చేయడం కోసం ఏర్పాటు చేసిన జయభారత్ రెడ్డి కమిటీలోని సభ్యులు?**
1) కమలనాథన్, సత్తనాథన్
2) ఉమాపతి, కమలనాథన్
3) ఉమాపతి, సత్తనాథన్
4) కమలనాథన్, జయసింహారెడ్డి

**16. జయభారత్ రెడ్డి కమిటీ నివేదిక తెలంగాణ ప్రాంతంలో ఎంతమంది స్థానికేతరులు ఉన్నట్లు పేర్కొన్నది?**
1) 57,862 2) 58,970
3) 58,962 4) 58,872

**17. 1969 తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా ఖమ్మంలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన విద్యార్థి?**
1) అన్నాబత్తుల మహేంద్రనాథ్
2) మల్లెల రవీంద్ర
3) కటకం నారాయణ్ దత్
4) అన్నాబత్తుల రవీంద్రనాథ్

**18. 1969 తెలంగాణ ఉద్యమానికి తక్షణ కారణం?**
1) హైదరాబాద్‌లో నిజాం ఆస్తులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం
2) వరంగల్‌లో జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో ఆంధ్ర ప్రాంతం వారు ఎక్కువ ఉద్యోగాలు పొందడం
3) కరీంనగర్‌లో భూస్వాములు ఆంధ్ర ప్రాంత రాజకీయ నాయకులకు తమ భూములను అమ్మడం
4) కొత్తగూడెం విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని ఉద్యోగాల్లో స్థానికులకు రిజర్వేషన్లు కల్పించాలని కొంతమంది హైకోర్టును ఆశ్రయించగా 1969, జనవరి 3న హైకోర్టు ఈ సంస్థకు ముల్కీ నియమాలు వర్తించవని తీర్పునివ్వడం

**19. 1969 తెలంగాణ ఉద్యమంలో భాగంగా 1969, జనవరి 24న సదాశివపేటలో విద్యార్థులు నిర్వహించిన ఊరేగింపుపై పోలీసులు జరిపిన కాల్పుల్లో గాయపడి జనవరి 25న మరణించిన తొలి విద్యార్థి అమరుడు?**
1) సదాశివ 2) మాణికేశ్వర్
3) శంకర్ 4) అమర్ సింగ్

**20. 1969, జనవరి 13న ఏర్పాటు చేసిన తెలంగాణ పరిరక్షణల కమిటీ చైర్మన్?**
1) కాటం లక్ష్మీనారాయణ
2) మాదాటి నర్సింగరావు
3) మహదేవ్ రణ్‌వీర్ మహరాజ్
4) గుమ్మడి లక్ష్మీకాంతం

**21. 1969 తెలంగాణ ఉద్యమం సందర్భంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా ఉద్యమాలు చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం రాజీనామా చేసిన మొదటి మంత్రి తెలంగాణ కాంగ్రెస్ సమితి స్థాపకుడు?**
1) మర్రి చెన్నారెడ్డి
2) కొండా లక్ష్మణ్ బాపూజీ
3) పీవీ నర్సింహారావు
4) వందేమాతరం రామచంద్రరావు

**22. 1969 తెలంగాణ ఉద్యమంలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఎక్కువ మంది పాల్గొనకపోవడానికి గల కారణాలను వివరించిన 'తెలంగాణ ఉద్యమం చారిత్రక నేపథ్యం' గ్రంథ రచయిత?**
1) కింగ్ షుక్ నాగ్
2) కింగ్ అమర్‌కంఠ నాగ్
3) కింగ్ మహిర్ నాగ్
4) కింగ్ కల్నల్ నాగ్

**23. 1969 తెలంగాణ ఉద్యమం ప్రారంభం కావడానికి ప్రేరణగా తెలంగాణ యువత, టీఎన్‌జీవోలు వ్యక్తం చేసే ఉద్దేశంతో ఏ రోజున 'తెలంగాణ పరిరక్షక దినం (తెలంగాణ సేఫ్ గార్డ్స్‌డే)'ను జరుపుకొన్నారు?**
1) 1968, జనవరి 3
2) 1968, మార్చి 10
3) 1968, జూన్ 6 4) 1968, జూలై 10

**24. జీఓ 36, ముల్కీ నియమాల అమలును సవాల్ చేస్తూ ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌లో నలుగురు న్యాయమూర్తులు ముల్కీ నియమాలు చెల్లవని 1972, ఫిబ్రవరి 4న నలుగురు న్యాయమూర్తులు తీర్పునివ్వగా ముల్కీ నియమాలు చట్టబద్ధమే అని పేర్కొన్న 5వ న్యాయమూర్తి ఎవరు?**
1) జస్టిస్ రణ్‌వీర్ త్యాగి
2) జస్టిస్ కుప్పుస్వామి
3) జస్టిస్ రమణి
4) జస్టిస్ కొండా మాధవరెడ్డి

**25. 32వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్లోని మొదటి జాబితాలో చేర్చిన అంశం?**
1) 61వ అంశం 2) 62వ అంశం
3) 63వ అంశం 4) 64వ అంశం

**26. తెలంగాణ ప్రజాసమితి పిలుపు మేరకు తెలంగాణ ఉద్యోగులు ఏ రోజున 'తెలంగాణ కోరికల దినం'ను పాటించారు?**
1) 1969, మే 1 2) 1961, జూన్ 1
3) 1969, జూలై 1 4) 1969, ఆగస్టు 1

**27. జయభారత్ రెడ్డి కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వ ఉత్తర్వు?**
1) జీవో ఎంఎస్ నంబర్ 610, తేదీ 1986-07-30
2) జీవో ఎంఎస్ నంబర్ 610, తేదీ 1985-12-30
3) జీవో ఎంఎస్ నంబర్ 605, తేదీ 1985-12-30
4) జీవో ఎంఎస్ నంబర్ 609, తేదీ 1986-08-30

**28. 610 జీవో ప్రకారం జోనలైజేషన్ అతిక్రమించినవారు ఏ తేదీనాటికి వారికి సంబంధించిన జోన్లకు పంపించాలి?**
1) 1986, మార్చి 31
2) 1987, జనవరి 31
3) 1988, ఏప్రిల్ 1 4) 1986, జూలై 31

**29. స్టేట్‌మెంట్స్**
ఎ. 610 జీవో అమలు కాకపోవడంతో తెలంగాణలోని 5, 6 జోన్లలో స్థానికేతరులు అలాగే ఉద్యోగాలు కొనసాగించడంతో పాటు అనంతర కాలంలో జరిగిన నియామకాల్లో కూడా ఉల్లంఘనలు కొనసాగాయి
బి. టీఎన్‌జీవోల డిమాండ్స్ మేరకు నాటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు గిర్‌గ్లానీ కమిటీని ఏర్పాటు చేశాడు
సి. గిర్‌గ్లానీ కమిటీ తెలంగాణలో స్థానికేతరులను గుర్తించడానికి 200 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని రూపొందించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, బి తప్పు, సి సరైనది

**30. స్టేట్‌మెంట్స్**
ఎ. గిర్‌గ్లానీ కమిటీ 2004, సెప్టెంబర్ 30న ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో రాష్ట్రపతి ఉత్తర్వులు 126 పద్ధతుల్లో ఉల్లంఘనకు గురయ్యాయని పేర్కొంటూ ఈ ఉల్లంఘనలను 18 రకాలుగా వర్గీకరించి 35 పరిష్కార మార్గాలను సూచించారు
బి. హైదరాబాద్ ఫ్రీ జోన్, 7వ జోన్, సిటీ క్యాడర్, నాన్ లోకల్ కోటా వంటి అంశాలు రాష్ట్రపతి ఉత్తర్వుల్లో ఎక్కడా కూడా ప్రస్తావించనప్పటికీ ప్రభుత్వం ఈ పదాలను ఉపయోగించి తెలంగాణలో స్థానికేతరులు ఎక్కువ ఉద్యోగాలు పొందడానికి అవకాశం కల్పించిందని గిర్‌గ్లానీ కమిటీ పేర్కొన్నది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-2 | 3-3 | 4-4 |
| 5-1 | 6-2 | 7-1 | 8-2 |
| 9-2 | 10-2 | 11-1 | 12-3 |
| 13-1 | 14-2 | 15-2 | 16-3 |
| 17-4 | 18-4 | 19-3 | 20-1 |
| 21-2 | 22-1 | 23-4 | 24-4 |
| 25-3 | 26-1 | 27-2 | 28-1 |
| 29-1 | 30-4 | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

